క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 3న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. సరస్వతి నగర్, సమ్మయ్య నగర్, కుడా కాలనీ, శంకర్ నగర్, ఆదర్శ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. మండి బజార్, నిజాంపుర, రథం, పెట్రోల్ పంపు, బందలిశెట్టి, గోవిందరాజుల గుట్ట, లక్ష్మీపూర్, గిర్మాజీపేట ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

5న వ్యాసరచన పోటీలు

న్యూశాయంపేట: ఈనెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు అటవీశాఖ రేంజ్ అధికారి, కాకతీయ జూపార్కు ఇన్‌చార్జ్ మయూరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవడానికి 80199 19959, 98494 25271 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఐదు రోజులుగా తాగునీరు బంద్

● నిరసన తెలిపిన మహిళలు



మడికొండ: మడికొండ 46వ డివిజన్‌లో ఐదు రోజుల నుంచి తాగునీరు రావడం లేదు. దాంతో స్థానికులు సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈమేరకు ఖాళీ బిందెలతో మహంకాళి ఆలయం వీధిలో నిరసన తెలిపారు.

విత్తనాల పంపిణీ ప్రారంభం

హన్మకొండ: గ్రామగ్రామాన రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడంలో భాగంగా రైతులకు విత్తనాలు అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో కంది విత్తనాలను సోమవారం రైతులకు అందించి విత్తన పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్ పి.ప్రావీణ్య, పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్, జిల్లా వ్యవసాయాధికారి బి.రవీందర్ సింగ్, శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఇంటి అనుమతి పత్రాల పంపిణీ



కాజీపేట: కాజీపేట 63వ డివిజన్‌కు చెందిన 47 మందికి ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్పొరేటర్ విజయశ్రీ రజాలీతో కలిసి అనుమతి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆరూరి సాంబయ్య, నగేష్, భాను పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన



కాజీపేట రూరల్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ నిషేధంపై కాజీపేట జంక్షన్‌లో ప్రయాణికులకు సోమవారం అవగాహన కల్పించినట్లు కాజీపేట రైల్వే స్టేషన్ మేనేజర్ అగ్గి రవీందర్ తెలిపారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే దుష్పరిణామాలను వివరించినట్లు తెలిపారు. నుక్కడ్ నాటకం ప్రదర్శనతో ప్రయాణికులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కాజీపేట రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాజీపేటలో పోలీసుల కవాతు



కాజీపేట: కాజీపేట పట్టణ పుర వీధుల్లో సోమవారం రాత్రి రాపిడ్ యాక్షన్ ఫోర్స్ టీమ్ పోలీసులతో కలిసి పోలీస్ అధికారులు కవాతు నిర్వహించారు. స్థానిక ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సాయుధ పోలీస్ బలగాలు పుర వీధుల్లో కదం తొక్కాయి. ఫాతిమానగర్ నుంచి దర్గా కాజీపేట వరకు రాపిడ్ యాక్షన్ టీమ్ పోలీసులు ప్రదర్శనగా వెళ్లారు. కార్యక్రమంలో సీఐలు సుధాకర్ రెడ్డి, పులాల కిషన్, ప్రవీణ్‌కుమార్, వెంకన్నతో పాటు ఎస్సైలు శివకృష్ణ, నవీన్‌కుమార్, సంపత్ పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం



హనుమకొండ కలెక్టరేట్‌లో జెండా ఎగుర వేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య



బాలసముద్రంలోని ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో చిన్నారులతో సీపీ సన్‌ప్రీత్ సింగ్



టీజీఎస్పీ బెటాలియన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న కమాండెంట్ బి.రామ్‌ప్రకాశ్



జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ, సిబ్బంది



వరంగల్ డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో టెస్కాబ్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో జెండాకు వందనం చేస్తున్న జిల్లా సంక్షేమాధికారి జయంతి



జిల్లా కోర్టు ప్రాంగణంలో సెల్యూట్ చేస్తున్న వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీవీ.నిర్మలా గీతాంబ



హనుమకొండ రెడ్‌క్రాస్ భవనం ఎదుట వందనం చేస్తున్న రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది



జెండాకు వందనం చేస్తున్న హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి అపర్ణదేవి



బాలసముద్రంలోని సీపీఐ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు



సీపీఐ వరంగల్ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాషుమియా



కాజీపేట రైల్వే డ్రైవర్ల కార్యాలయ డిపోలో రైల్వే నాయకులు, లోకో పైలెట్లు



మడికొండ - అయోధ్యపురం రోడ్డులో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కాజీపేట పోలీస్ స్టేషన్‌లో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న సీఐ సుధాకర్ రెడ్డి, సిబ్బంది



మడికొండ పోలీసు స్టేషన్‌పై జెండా ఎగురవేసి వందనం చేస్తున్న పోలీసులు



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న వరంగల్ బార్ అసోసియేషన్ నాయకులు



జానపద గిరిజన విజ్ఞానపీఠంలో పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న, సిబ్బంది

నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

హసన్‌పర్తి: ఈనెల 3నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు కొనసాగుతాయని తహసీల్దార్ చల్లా ప్రసాద్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. ఈనెల 3న దేవన్నపేట (వార్డు కార్యాలయం), 4న నాగారం (గ్రామపంచాయతీ కార్యాలయం), 5న ముచ్చర్ల (వార్డు కార్యాలయం), 6న చింతగట్టు (వార్డు కార్యాలయం), 9న పెంబర్తి (గ్రామ పంచాయతీ కార్యాలయం), 10న వంగపహాడ్ (వార్డు కార్యాలయం), 11న ఎల్లాపురం (వార్డు కార్యాలయం), 12న భీమారం (వార్డు కార్యాలయం), 13న పెగడపల్లి (వార్డు కార్యాలయం), 16న అర్వపల్లి, సిద్దాపురం (గ్రామ పంచాయతీ కార్యాలయం), 17న సూదన్‌పల్లి, మల్లారెడ్డిపల్లి, కొత్తపల్లి (గ్రామ పంచాయతీ కార్యాలయం), 18న హసన్‌పర్తి (వార్డు కార్యాలయం), 18న సీతంపేట (గ్రామ పంచాయతీ కార్యాలయం), 19న జయగిరి, లక్నవరం, మడిపల్లి (గ్రామ పంచాయతీ కార్యాలయం, జయగిరి), 20న అన్నాసాగరం(గ్రామ పంచాయతీ కార్యాలయం)లో సదస్సులు జరుగుతాయని తహసీల్దార్ వివరించారు.

కాజీపేట మండలంలో..

కాజీపేట అర్బన్: భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలని కాజీపేట తహసీల్దార్ భావ్‌సింగ్ తెలిపారు. ఉదయం 9నుంచి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. 3న న్యూశాయంపేటలోని కమ్యూనిటీ హాల్, పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో, 4న సోమిడి బల్దియా కమ్యూనిటీ హాల్, 5న కాజీపేట జీడబ్ల్యూఎంసీ మహిళా ప్రాంగణం, 6న మడికొండ రైతు వేదిక, 9న రాంపూర్ పాత గ్రామ పంచాయతీ కార్యాలయం, 10న అమ్మవారిపేట యూపీఎస్ భవన ప్రాంగణం, 11న భట్టుపల్లి పోచమ్మ దేవాలయ ప్రాంగణం, 12న కొత్తపల్లి పాత గ్రామ పంచాయతీ కార్యాలయం, 13న తరాలపల్లి పాత గ్రామ పంచాయతీ కార్యాలయం, 16న కడిపికొండ జీడబ్ల్యూఎంసీ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తహసీల్దార్ భావ్‌సింగ్ వివరించారు.

వరంగల్ మండల పరిధిలో..

రామన్నపేట: వరంగల్ మండల పరిధి ఐదు రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 3(మంగళవారం) నుంచి 7వ తేదీ వరకు 'భూ భారతి' రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఇక్బాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 3న మట్టెవాడ, 4న ఏనుమాముల, 5న పైడిపల్లి, దేశాయిపేట, 6న కొత్తపేటలో సదస్సులు ఉంటాయని పేర్కొన్నారు. తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, సర్వేయర్లు, ఆర్ఐలు హాజరవుతారని ఆయన తెలిపారు.

ఎన్నికల హామీలను అమలు చేస్తున్నా

● ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



జీఓను అందజేస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపీ

హన్మకొండ చౌరస్తా: క్రైస్తవుల సహాయ, సహకారాలతో ఎమ్మెల్యేగా విజయం సాధించానని, అందుకే ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. క్రైస్తవుల శ్మశాన వాటికకు మూడెకరాల స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ హనుమకొండలోని సీబీసీలో క్రైస్తవ సంఘాలు కృతజ్ఞత అభినందన సభను సోమవారం ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ గెలిచిన 16 నెలల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నట్లు చెప్పారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ దేశానికి బీజేపీ పెద్ద సైతాన్‌లా మారిందన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు మాట్లాడుతూ క్రైస్తవ సమాజంతో తనకు చిన్ననాటి నుంచి సత్సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బోడ అనయ్, నాయకులు మోజెస్ ఆనంద్, డాక్టర్లు పెరుమాండ్ల రామకృష్ణ, పులి అనిల్, శ్రవణ్, సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షుడు విజయస్వరూప్, సెక్రటరీ క్రిష్టోఫర్ రూబెన్, జాయింట్ సెక్రటరీ విద్యాకర్, టీసీఎఫ్ చైర్మన్ ఐజాక్, పాస్టర్లు జోసెఫ్ ప్రభాకర్, జాన్ మార్కండేయ, నిరంజన్‌బాబు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



బాలరాజుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎంజీఎం: కాకతీయ మెడికల్ కళాశాలలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆస్పత్రిలో సౌకర్యాల కొరతపై ఇటీవల వస్తున్న వార్తల నేపథ్యంలో సీపీఐ బృందం సోమవారం ఆస్పత్రిని సందర్శించి సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా ఆస్పత్రిలో సరైన వైద్యం అందడం లేదని, మేజర్ ఆపరేషన్లను నిర్వహించడం లేదని, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ఇతర సౌకర్యాలు కల్పించడం లేదని గుర్తించినట్లు బృందం సభ్యులు తెలిపారు. అనంతరం, ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ బాలరాజు, ఆర్ఎంఓ దీపక్‌రెడ్డిని కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఆస్పత్రిలో సెంట్రల్ ఏసీ, ఆధునిక పరికరాలు సమకూర్చి మేజర్ ఆపరేషన్లను ప్రారంభించాలని కోరారు. అలాగే, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మద్దెల ఎల్లేష్, వేల్పుల సారంగపాణి, మునిగాల భిక్షపతి, చెక్క రాజుగౌడ్, శనిగరపు రాజ్‌కుమార్, కండె సమ్మయ్య, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజానికి కృషి చేయాలి



శిబిరంలో డాక్టర్ హిమబిందు, వైద్య సిబ్బంది

హసన్‌పర్తి: క్షయ రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె. హిమబిందు అన్నారు. హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య ఆదేశాల మేరకు క్షయ వ్యాధి నిర్మూలన, భారత్ అభియాన్ (టీబీ ఫ్రీ ఇండియా) ఆధ్వర్యంలో హసన్‌పర్తి, భీమారం జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఆగస్టు 30వ తేదీ వరకు ఈ శిబిరం కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవ్, డాక్టర్ భరత్, డాక్టర్ మానస, హెల్త్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలి



మాట్లాడుతున్న ఏసీపీ ప్రశాంత్ రెడ్డి

కాజీపేట: ఈనెల 6వ తేదీన బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ పింగిళి ప్రశాంత్‌రెడ్డి సూచించారు. కాజీపేట పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అన్ని మతాల పెద్దలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో పండుగ రోజు పాటించాల్సిన నియమాలను వివరించారు. సమావేశంలో సీఐ వై.సుధాకర్ రెడ్డి, ఎస్సైలు శివకృష్ణ, నవీన్‌కుమార్, లవన్‌కుమార్‌తో పాటు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక బక్రీద్

రామన్నపేట: బక్రీద్ వేడుకలను హిందూ, ముస్లింలు మత సామరస్యానికి ప్రతీకగా నిర్వహించుకోవాలని వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ సూచించారు. మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో హిందువులు, ముస్లింలు, క్రైస్తవ మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ నందిరాంనాయక్ మాట్లాడుతూ అసత్య ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. అందరూ సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మట్టెవాడ, ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్లు గోపి, షుకూర్, ఎస్సైలు సాంబయ్య, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఐఐటీ అడ్వాన్స్‌డ్‌లో శివాని ప్రభంజనం



అభినయ్



రమేష్



సురేందర్



సందీప్



యాకేష్



తరుణ్



గణేష్

హసన్‌పర్తి: సోమవారం ప్రకటించిన ఐఐటీ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని, జాతీయ స్థాయి పరీక్షల్లో అద్భుత ప్రతిభకనబరిచి ఉత్తమ ర్యాంకులు సాధించారని శివాని విద్యాసంస్థల కరస్పాండెంట్ టి.స్వామి తెలిపారు. పాఠశాలకు చెందిన బి.అభినయ్ (98వ ర్యాంకు), జి.రమేష్ (536), జే.సురేందర్ (548), జి.తరుణ్ (632), బి.సందీప్ (1,756), జె.యాకేష్ (1,944), బి.గణేష్ (2,361వ ర్యాంకు) సాధించారని వివరించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ జి.సురేందర్ రెడ్డి, వి.చంద్రమోహన్, శివాని విద్యాసంస్థల డైరెక్టర్లు టి.రాజు, ఎస్.రమేష్, మురళీధర్, సురేష్, సంతోష్‌రెడ్డి అభినందించారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 'సాయి శివాని' ప్రతిభ



అక్షయ



సింధుజ

హసన్‌పర్తి: సోమవారం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో భీమారంలోని సాయి శివాని జూనియర్ కళాశాల విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. కళాశాలకు చెందిన ఎల్.అక్షయ జాతీయ స్థాయిలో 1,330వ ర్యాంకు సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా కళాశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో అక్షయను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు టి.వేణుగోపాల్, ఎస్.కనకరాజు, బైరెడ్డి ఇంద్రాసేనారెడ్డి, జి.కుచేల్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల సత్తా

మడికొండ: జేఈఈ అడ్వాన్స్‌లో సాంఘిక సంక్షేమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన జి.సింధూజ ఐఐటీ ర్యాంకు సాధించి, ఐఐటీ ఆల్ ఇండియా ఐఐటీ ర్యాంకు 12,763 ర్యాంకు కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ దాసరి ఉమామహేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. యు.సాత్విక, 423, కే.అశ్విత 875, ఎం.పూజన 4,032, జి.గుణదివ్య 4,594, కే.నిత్యశ్రీ 6,162, బి.పూజ 6,439 సాధించినట్లు ఉమామహేశ్వరి వివరించారు.

పోలీసులకు సేవా పతకాలు



పోలీస్ అధికారికి మెడల్ ప్రదానం చేస్తున్న మంత్రి కొండా సురేఖ, పక్కన కలెక్టర్ ప్రావీణ్య



హన్మకొండ అర్బన్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో విధుల్లో రాణించిన పోలీస్ సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్కృష్ట సేవా, అతి ఉత్కృష్ట సేవా పతకాలను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు. సోమవారం రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా ఈ పతకాలను పోలీస్ సిబ్బంది మంత్రి సురేఖ ప్రదానం చేశారు. ఉత్కృష్ట సేవా పతకం అందుకున్న వారిలో కానిస్టేబుళ్లు మల్లికార్జున్, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, రాజు, యాదగిరి, శ్రీనివాస్, హోంగార్డులు అక్బర్ పాషా, వీరరాఘవ రావు, అశోక్, అతి ఉత్కృష్ట సేవా పతకం అందుకున్న వారిలో ఏఎస్సై రాజయ్య, హెడ్ కానిస్టేబుళ్లు విజయ సేనారెడ్డి, మహిపాల్‌రెడ్డి, రాజు, ఉస్మాన్, మనోహర్, జాన్‌విల్సన్(ఇతను చనిపోతే కుటుంబ సభ్యులు స్వీకరించారు), బానోత్ యాకూబ్ ఉన్నారు. ఈ సందర్భంగా పతకాలు అందుకున్న వారిని మంత్రి, కలెక్టర్, తదితరులు అభినందించారు.

శాస్త్రోక్తంగా శివలింగం ప్రతిష్ఠాపన



శివలింగానికి పూలమాల వేస్తున్న భక్తులు

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లోని చారిత్రక ప్రసిద్ధి చెందిన మెట్ల బావి వద్ద ధన మైసమ్మ ప్రాంగణంలో శివలింగం, నందీశ్వర, గణపతి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని సోమవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితులు శ్రీనివాస్‌చార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు తోట బాబన్న ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి పర్యవేక్షణలో శివలింగం, నందీశ్వర, గణపతి దేవత మూర్తుల విగ్రహాల ప్రతిష్ఠాపన పూజ నేత్రపర్వంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, సామాజిక వేత్తలు మేరుగు అశోక్, గడ్డం రవి, కాంగ్రెస్ నాయకుడు కరాటే ప్రభాకర్ తదితరులు హాజయ్యారు.

ఆర్థిక సాయం అందజేత



హసన్‌పర్తి: ఇటీవల అనారోగ్యంతో మరణించిన హసన్‌పర్తి మండలం కొత్తపల్లికి చెందిన గ్రామ పంచాయతీ పంపు ఆపరేటర్ కూరాకుల రవీందర్ కుటుంబానికి పంచాయతీ ఉద్యోగులు ఆర్థిక సాయం చేశారు. ఈ మేరకు రూ.12,100 నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కారోబార్, బిల్ కలెక్టర్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాతళ్ల సదానందం మాట్లాడుతూ రవీందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కొమురయ్య, రాకేష్, నరేష్, బొక్క శోభన్, రమేష్, రాజు, ఐలయ్య సదానందం పాల్గొన్నారు.